క్లుప్తంగా

కనకమహాలక్ష్మికి ప్రత్యేక పూజలు

చాగల్లు: ఊనగట్లలోని పుంతలో ముసలమ్మ అనే కనకమహాలక్ష్మి అమ్మవారికి ఉగాది ఉత్సవాల్లో భాగంగా బుధవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో బుధవారం రాత్రి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.

వైఎస్సార్ సీపీలో చేరికలు

నిడదవోలు రూరల్: తాళ్లపాలెంలో టీడీపీ, జనసేనకు చెందిన పలు కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరారు. గ్రామ సొసైటీ అధ్యక్షుడు గంధం వెంకటరత్నం (షావుకారు) ఆధ్వర్యంలో వడల వెంకటేశ్వర్లు, దిడ్ల బాబ్జి, గోసాల విమలమ్మ, సత్తిబాబు, మునేశ్వరరావు, బత్తుల పెదపాప, సురేష్, రమేష్, బొలిపే సునీల్, బయ్యే వెంకాయమ్మ, చోళ్ల మేరిమణి, పెరుమాళ్ల సత్యనారాయణ కుటుంబ సభ్యులకు వైఎస్సార్ సీపీ కండువా కప్పి బుధవారం పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు సింగులూరి వెంకటేశ్వరరావు, వారా ఉమామహేశ్వరరావు, బట్టు సురేష్ పాల్గొన్నారు.

15న మండల పరిషత్ సమావేశం

నిడదవోలు రూరల్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటలకు మండల పరిషత్ సర్వసభ్య సాధారణ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ జేపీ ఝాన్సీ తెలిపారు. సమిశ్రగూడెం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తిరుమళ్ల భాగ్యలక్ష్మి అధ్యక్షతన సమావేశం జరుగుతుందన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం నిర్వహించే ఈ కార్యక్రమానికి మండలస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు విధిగా హాజరుకావాలని ఆమె పేర్కొన్నారు.

బాధిత కుటుంబాలకు తలారి పరామర్శ



మృతుల కుటుంబాలను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకటరావు

తాళ్లపూడి: బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని వైఎస్సార్ సీపీ కొవ్వూరు నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు అన్నారు. తిరుగుడుమెట్టలోని ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను కలిసి ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు పరామర్శించారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన సాయాన్ని కూడా వెంటనే అందేలా చూస్తామన్నారు. ఇటీవల గ్రామంలో కడుపు నొప్పి తాళలేక మృతి చెందిన సైదు భాగ్యశ్రీ కుటుంబ సభ్యులను, అదేవిదంగా వైజాగ్‌లో రోడ్డు ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయిన హనుమంతు ఆనందరావు కుటుంబాలను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు, కాళింగ కార్పొరేషన్‌డైరెక్టర్ సింహాద్రి, మండల కన్వీనర్ కాకర్ల వెంకటేశ్వరరావు, గ్రామ వైఎస్సార్ నాయకులు వల్లభ శెట్టి చిన్ని, మాజీ ఏఎంసీ వల్లభశెట్టి శ్రీను, నరాలశెట్టి వెంకటేశ్వరావు, కోణాల వీర్రాజు, బత్తి అరుణ్ కుమార్, శాలి రాజు, మిద్దె వెంకటేష్, పిట్టా శ్రీనివాస్ మరపట్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యుల చెంతకు వృద్ధుడు



రూరల్ పోలీసు స్టేషన్‌లో లెనిన్‌బాబుని కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న పోలీసులు

కొవ్వూరు: ధర్మవరంలో సంచరిస్తున్న చాగల్లు మండలం నెలటూరు గ్రామానికి చెందిన వృద్ధుడు కొర్లపాటి లెనిన్‌బాబుని బుధవారం సాయంత్రం అతని కుటుంబ సభ్యులకు అప్పగించామని రూరల్ ఎస్సై కె.సుధాకర్ తెలిపారు. వివరాలు పూర్తిగా చెప్పలేకపోవడంతో గ్రామస్తులు అనుమానంతో 100 నంబర్‌కి కాల్ చేశారు. దీంతో అతడిని అదుపులోకి తీసుకుని పోలీసు స్టేషన్‌కి తరలించారు.అతని ఆచూకీ కోసం వివిధ గ్రూపుల్లో ఫోటో పంపడం ద్వారా అడ్రస్ తెలుసుకోగలిగామని ఎస్సై తెలిపారు. నెలటూరు నుంచి వచ్చిన అతని కుటుంబ సభ్యులకు వృద్ధుడిని అప్పగించామన్నారు. ఐదు రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయాడని కుటుంబ సభ్యులు తెలిపారు. అనుమానాస్పదంలో ఏవరైనా వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు.

రూ.81,300 స్వాధీనం

నల్లజర్ల: మండలంలోని కవులూరు వద్ద బుధవారం రాత్రి బైక్‌పై తరలిస్తున్న రూ.81,300 ఫ్లైయింగ్ స్కాడ్ బృందం స్వాధీనం చేసుకుంది. పోతవరం నుంచి బైక్‌పై తాడేపల్లిగూడెం వస్తున్న మహేంద్ర ఫైనాన్స్ సభ్యులు ఈ మొత్తాన్ని తరలిస్తుండుగా ఎన్నికల అధికారులు స్వాధీనం చేసుకోని కేసు నమోదు చేసినట్టు ఫ్లైయింగ్ స్కాడ్ బృంద సభ్యులు జే గణేష్ తెలిపారు. ఈ విషయాన్ని ఈఎస్ఎంఎస్ నమోదు చేసినట్టు చెప్పారు.

సుపరిపాలన కావాలంటే జగనన్నే రావాలి



గౌరీపట్నంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి తానేటి వనిత, ఎంపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్

- ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మంత్రి తానేటి వనిత

దేవరపల్లి: రాష్ట్రంలో సుపరిపాలన కావాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రావాలని రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి తానేటి వనిత తెలిపారు. దేవరపల్లి మండలం గౌరీపట్నం, కొండగూడెం, దుద్దుకూరు, రంగరాయకాలనీ, బందపురం, గొల్లగూడెం, గ్రామాల్లో మంత్రి, వైఎస్సార్ సీపీ అభ్యర్థి తానేటి వనిత, ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సాయంత్రం 4 గంటల నుంచి ప్రచార రథంపై ప్రారంభమైంది. అన్ని గ్రామాల్లో ప్రచారం చేస్తూ పథకాలను వివరించారు. సందర్భంగా మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ మే నెల 13న జరగనున్న ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. గ్రామంలో ఇళ్లస్థలాలు, సొంతింటి స్థలం ఉన్న వారికి ఇళ్లు, విద్యుత్ లైన్లు, రోడ్లు సమస్యలను గ్రామంలోని పార్టీ నాయకులు తన దృష్టికి తీసుకువచ్చారని, ఎన్నికల అనంతరం జగనన్న సీఎం కాగానే ప్రజల అవసరాలను నాయకులు, కార్యకర్తల సహకారంతో తీర్చుతానని ఆమె హామీ ఇచ్చారు. ఐదేళ్ల పాలనలో మీకు మంచి జరిగిందనుకుంటేనే ఓటు వేయండని ధైర్యంగా అడుగుతున్న ధమ్మున్న నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఆమె అన్నారు. మీ అందరి చల్లని ఆశీస్సులతో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. చంద్రబాబు మాయమాటలు నమ్మవద్దని, గత టీడీపీ పాలనలో జరిగిన అరాసకాలను గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. కుల, మతాలు, వర్గాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించినట్టు ఆమె చెప్పారు. ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా తానేటి వనితను, ఎంపీగా తనను గెలిపిస్తే ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడతామని ఆయన తెలిపారు. గ్రామాల్లో ప్రజలు మంత్రి వనిత, ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌కు బ్రహ్మరథం పట్టారు. గ్రామాల్లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు మంత్రి వనిత, డాక్టర్ గూడూరి శ్రీనివాస్ పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేవీకే దుర్గారావు, జెడ్పీటీసీ సభ్యురాలు పొట్టి స్వర్ణలత, పార్టీ రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి ఆచంట అనసూయ, పార్టీ మండల కన్వీనర్ కూచిపూడి సతీష్, సర్పంచ్ రాయి అన్నపూర్ణ, ఉపసర్పంచ్ ఆండ్రు రమేష్‌బాబు, పార్టీ జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు మేడిబోయిన గంగరాజు, ప్రధాన కార్యదర్శి ఎం.బాబూగౌడ్, జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పోతుల కనకరాజు, మండల మహిళా కన్వీనర్ కడలి హైమావతి, పార్టీ నాయకులు నిమ్మగడ్డ కృష్ణ, పాపోలు రెడ్డిబాబు, సుంకర గంగరాజు, సుంకర రాంబాబు, గుత్తికొండ అచ్యుతరావు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే పేదలకు మేలు



కాపవరం గ్రామస్తులను ఓటు వేయాలని కోరుతున్న శ్రీనివాస్‌నాయుడు

- మరోసారి అవకాశమివ్వండి
- వైఎస్సార్ సీపీ అభ్యర్థి శ్రీనివాస్ నాయుడు

పెరవలి: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని ఆశీర్వదిస్తే పేదలకు, రైతులకు మధ్యతరగతి ప్రజలకు మేలు జరుగుతుందని ఎమ్మెల్యే అభ్యర్థి జి.శ్రీనివాస్ నాయుడు పేర్కొన్నారు. పెరవలి మండలం కాపవరం, కొత్తపల్లి అగ్రహారం, నల్లాకులవారిపాలెం గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లుగా నియోజకవర్గంలో ఎటువంటి అవినీతి జరగకుండా పాలన సాగించామని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో సంక్షేమ ప్రభుత్వానికి మరోసారి అవకాశం కల్పిస్తే నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు ఇంత కాలం కనిపించలేదని ఇప్పుడు ఎన్నికలు వచ్చాయని మీ ముందుకు వచ్చి కల్లబొల్లి కబుర్లు చెప్పి, అమలు చేయని హామీలు గుప్పిస్తారని వారి మాయలో పడవద్దని కోరారు. గత ఎన్నికల సమయంలో వైఎస్ జగన్ ఇచ్చిన హామీలు అన్ని అమలు చేసి మీ ముందుకు వచ్చామని మరోసారి అవకాశం కల్పించాలన్నారు. జీఎస్‌రావు కుటుంబం 30 ఏళ్లుగా ప్రజా సేవ చేస్తున్నామని ఎటువంటి అవినీతి మచ్చలేకుండా పాలన సాగించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కార్నెర్ల ప్రసాద్, జెడ్‌పిటిసి సభ్యురాలు కొమ్మిశెట్టి రామాంజనీ, సర్పంచ్ బంటుమిల్లి రత్నాజీరావు, జిలా ఎస్‌సి సెల్ అధ్యక్షుడు పొట్టి రాంబాబు, ఎంపిటిసి సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, వైఎస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటా తిరుగుతూ.. ఓట్లు అభ్యర్థిస్తూ..



పట్టణంలోని ఎంవీ నగర్‌లో ఎన్నికల ప్రచారం చేస్తున్న వరుణ్‌సాయి



కాటకోటేశ్వరంలో ఇంటింటికీ వెళ్ల కరపత్రాలు అందజేస్తున్న వరుణ్‌సాయి, పార్టీ నాయకులు

నిడదవోలు రూరల్: రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు తనయుడు వరుణ్‌సాయి కోరారు. కాటకోటేశ్వరంలో బుధవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జి.శ్రీనివాస్‌నాయుడు, ఎంపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్‌లను గెలిపించాలని కోరారు. జగనన్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ వైఎస్సార్ సీపీ జెండా రెపరెపలాడాలన్నారు. ఈ ప్రచారంలో ఎంపీటీసీ సభ్యుడు పెనుగుర్తి రాము, సొసైటీ అధ్యక్షుడు గుంటుపల్లి కృష్ణమూర్తి, వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు గుంటుపల్లి రామచంద్రరావు, కోసూరి అప్పారావు, పార్టీ నాయకులు కారింకి సూర్యచంద్రం, రేలంగి వెంకటేశ్వరరావు, బొనిగే వెంకట్రావు, కోటి, చిననాగేశ్వరరావు, గృహసారథులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలి

నిడదవోలు: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు కుమారుడు వరుణ్‌సాయి పిలుపునిచ్చారు. పట్టణంలోని ఎంవీ నగర్‌లో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి పట్టణంలో చేపట్టిన అభివృద్ధితో పాటు ఐదేళ్లలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. దీనికి సంబంధించిన కరపత్రాలను అందజేశారు. తన తండ్రి శ్రీనివాసనాయుడుని, రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థిడాక్టర్ గూడూరి శ్రీనివాస్‌ల విజయానికి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేయాలని కోరారు. ప్రతిపక్ష పార్టీలను తరిమికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దాకే అనిల్‌కుమార్, గోపిరెడ్డి శ్రీనివాస్, పడాల శిరీష, దిరిశన రామచంద్రరావు, నాయకులు గంగుల గోపి యాదవ్, అప్సర్ జానీ బ్యాగ్, గృహసారధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు గోపాలపురం మండలంలో మంత్రి వనిత ప్రచారం

దేవరపల్లి: రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి, గోపాలపురం వైఎస్సార్ సీపీ అభ్యర్థి తానేటి వనిత గురువారం గోపాలపురం మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని మంత్రి కార్యాలయం నుంచి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 3 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు. సాగిపాడు, దొండపూడి, రాజంపాలెం, నరసన్నపాలెం, గంగోలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం జరుగుతుంది. మండలంలోని పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ మండల కన్వీనర్ పి.నాగరాజు కోరారు.

నేడు పట్టణంలో ఎమ్మెల్యే అభ్యర్థి ప్రచారం

కొవ్వూరు: పట్టణంలో నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గురువారం ఉదయం ఎనిమిది గంటలకు జ్యోతిరావు పూలే జయంతిని నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు తెలిపారు. తొమ్మిది గంటలకు పట్టణంలో 15, 22వ వార్డు పరిధిలో ఇంటింటా ప్రచారం కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. సాయంత్రం ఐదు గంటలకు చాగల్లు మండలం ఊనగట్ల గ్రామంలో టీడీపీ, జనసేన పార్టీల నుంచి భారీ ఎత్తున చేరికలున్నాయన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్ హాజరు కానున్నట్టు ఆయన తెలిపారు.

వైఎస్సార్ సీపీలో చేరికలు



యర్నగూడెంలో పార్టీ కండువాలు వేస్తున్న రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత

దేవరపల్లి: గోపాలపురం నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీలోకి వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు భారీగా చేరుతున్నారు. గత రెండు నెలలుగా నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి , గోపాలపురం నియోజకవర్గం పార్టీ అభ్యర్థి తానేటి వనిత సమక్షంలో పార్టీలో చేరుతున్నారు. ఇప్పటి వరకు సుమారు 400 మంది కార్యకర్తలు, నాయకులు, మహిళలు పార్టీలో చేరినట్టు మంత్రి తానేటి వనిత తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై నమ్మకం ఏర్పడడం, గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడంతో టీడీపీ, జనసేన పార్టీల నుంచి భారీగా వైఎస్సార్ సీపీలో చేరుతున్నట్టు ఆమె తెలిపారు. దేవరపల్లి మండలం దుద్దుకూరుకు చెందిన 27 మంది టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్ సీపీ నాయకులు నిమ్మగడ్డ కృష్ణ, పాపోలు రెడ్డిబాబు ఆధ్వర్యంలో యర్నగూడెంలోని క్యాంపు కార్యాలయం వద్ద రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. గొల్లపల్లి ధర్మాజీ, మల్లిపూడి హనోక్, గొల్లపల్లి ప్రసాద్, బడితి సురేష్, రాపాక వీరపండు, పావాడ లక్ష్మణరావు, సిందే నాగమణి, ఘంటసాల పోతురాజు, జొన్నకూటి వెంకటేష్, ఉప్పులూరి యోహాన్, జోగి వెంకట్రావు, ఉప్పులూరి ఎర్రోడు, ప్రత్తిపాటి నాగేశ్వరావు, చాపల మునియ్య, చాపల సురేష్, కడిమి శ్రీను, కొడమంచిలి నాగేశ్వరరావు, కడిమి రామారావు, బడితే ఇదియ్య, బొంతా బాబి, బొంత ఏసు, పైడిమల్ల బాబూరావు, కండెల్లి దుర్గాప్రసాద్, బయిపో సందీప్, కొప్పాక గద్దయ్య, ఉప్పులూరి గాబ్రియేలు, పెదమర్తి వెంకన్న, మరపట్ల రాకేష్, మారంపూడి రాజు, పైడిమల్ల చిన్నచ్చయ్య, మండల వీర్రాజు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీజనర్ కూచిపూడి సతీష్, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

చెప్పింది చేయడమే జగన్ నైజం

- మున్సిపల్ చైర్మన్ ఆదినారాయణ
- రాయిపేటలో ఇంటింటా ప్రచారం



రాయిపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఆదినారాయణ, పార్టీ శ్రేణులు

నిడదవోలు: ఇచ్చిన మాట నెరవేర్చడం, చెప్పిన పని చేయడమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నైజమని మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ అన్నారు. బుధవారం సాయంత్రం పట్టణంలోని 15వవార్డు రాయిపేటలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి పట్టణంలో చేపట్టిన అభివృద్ధి, ఐదేళ్లుగా ప్రభుత్వం అందించిన సంక్షేమాన్ని వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. మున్సిపల్ చైర్మన్ ఆదినారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో ఓట్లు అడిగే అర్హత వైఎస్సార్ సీపీకే ఉందన్నారు. చంద్రబాబు మాదిరిగా ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసగించడం జగన్‌కు అలవాటు లేదన్నారు. సంక్షేమ పథకాలతో లబ్ధిపొందిన ప్రతి ఒక్కరూ జగన్‌మోహన్‌రెడ్డి విజయానికి మద్దతు ఇవ్వాలని కోరారు. రానున్న ఎన్నికల్లో అందరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాస్‌నాయుడుని నిడదవోలు ఎమ్మెల్యేగా మళ్లీ గెలిపించాలని, రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌ల విజయానికి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు ముంగండి కృపానందం, మున్సిపల్ వైస్ చైర్మన్ యలగాడ బాలరాజు, కౌన్సిలర్ మొదలవలస నాగమణి, గోపిరెడ్డి శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ నాయకులు మొదలవలస నాని, గంగుల గోపియాదవ్, తేలేటి కోటేశ్వరరావు, బండారు పద్మ, ఆలమూరి రాజ, విపర్తి కిషోర్, గృహ సారథులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ పాలనలో పొందిన లబ్ధిని మరవొద్దు



తూర్పుచోడవరంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

నల్లజర్ల: ప్రజా సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి అండగా నిలవాలని వైఎస్సార్ సీపీ మండల నాయకులు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. బుధవారం సాయంత్రం తూర్పుచోడవరంలో గోపాలపురం ఎమ్మెల్యే అభ్యర్థి, హోంమంత్రి తానేటి వనిత మద్దతుగా మండల నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఫ్యాను గుర్తుకు ఓట్లేసి ఎమ్మెల్యే అభ్యర్థి తానేటి వనిత, ఎంపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్‌లను అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎన్నికలలో ప్రతిపక్ష పార్టీలకు ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. కార్యక్రమంలో మండలకన్వీనర్ గగ్గర శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షులు కారుమంచి రమేష్, ఆచంట సురేష్, వైస్ ఎంపీపీ అచ్యుత శివాజీ, గన్నమని సుబ్బారావు, బంక అప్పారావు, మద్దిపాటి ప్రసాద్, పిచ్చుకుల ప్రసాద్, ప్రగడ వెంకటేశ్వరావు, నక్కాపండు, ముప్పిడి వెంకటరత్నం, మద్దూరి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

చెళ్లపిళ్ల ఉగాది పురస్కారాల అందజేత



పురస్కారాలు అందిస్తున్న ప్రముఖులు

కడియం: ఉగాది సందర్భంగా చెళ్లపిళ్ల వేంకట శాస్త్రి కళాసేవా సమితి ఆధ్వర్యంలో రచనరత్న పురస్కారాలు అందించారు. క్రోధి నామ సంవత్సర ఉఉగాది వేడుకలు స్థానిక మినర్వా పబ్లిక్ స్కూల్లో మంగళవారం రాత్రి సేవా సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి అడపా సుబ్రహ్మణ్యం, చిలుకూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా సాహిత్యం -జర్నలిజానికి సంబంధించి సాహితీ సదస్సు నిర్వహించారు. ప్రధాన వక్త సామాజిక విశ్లేషకులు మలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ సాహిత్యం, జర్నలిజం ప్రజలను చైతన్య పరచడానికి ఎంతో దోహదపడతాయన్నారు. ముఖ్యఅతిథులు ఏపీడబ్ల్యూజేయూ రాష్ట్ర కార్యదర్శి మండెల శ్రీరామమూర్తి, ఎంఈఓ వై.నాగేశ్వరరావు, మినర్వా స్కూల్ అధినేత చొదక్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సేవా సమితి చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు. వివిధ రంగాలకు చెందిన కొండ్రెడ్డి శ్రీనివాస్, గొల్లపల్లి సత్యనారాయణ, గొడవర్తి శ్రీనివాసుకు రచనారత్న పురస్కారాలను అందించారు. ఈ కార్యక్రమంలో సమితి ప్రతినిధులు తోరాటి వసంతరావు, దేవరపు నీలకంఠరావు, కొప్పిశెట్టి చంటి పాల్గొన్నారు.

గార్లమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే అభ్యర్థి తలారి



అమ్మవారిని దర్శించుకుంటున్న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి

తాళ్లపూడి: పెద్దేవం గ్రామ దేవత గార్లమ్మతల్లి ఉత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద గరగ నృత్యాలతో గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు నైవేద్యాలు సమర్పించారు. గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు తోట రామకృష్ణ ఆహ్వానం మేరకు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం ఆయన గృహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ పోశిన శ్రీలేఖ, సర్పంచ్ తిగిరిపల్లి వెంకటరావు, మండల కన్వీనర్ కాకర్ల వెంకటేశ్వరరావు, నాయకులు కవల నాగేశ్వరరావు, సుంకర సత్యనారాయణ, బండి అబ్బులు, నక్కా చిట్టిబాబు, పోశిన శ్రీకృష్ణ దేవరాయులు, ముదునూరు నాగరాజు తదితరుల పాల్గొన్నారు.

ఉండ్రాజవరం మండల సర్వసభ్య సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో నరేంద్రరెడ్డి

ఉండ్రాజవరం : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పాలాటి యల్లారేశ్వరి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో కె.నరేంద్ర రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎలాంటి అభివృద్ధి పనులతోపాటు, సమస్యలపై చర్చించడానికి అవకాశం లేదన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించాల్సి ఉన్నందున ఈ సమావేశం నిర్వహించామని చెప్పారు. ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత నిర్వహించే సమావేశంలో అభివృద్ధి పనులు, సమస్యలపై చర్చించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు నందిగం భాస్కరరామయ్య, వైస్ ఎంపీపీ నరహరశెట్టి సరోజ, మండల కో ఆప్షన్ మెంబర్ షేక్ షాజహాన్, మండల పరిషత్ కార్యాలయ ఏఓ శ్రీనివాస్‌తో పాటు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

గురుకులంలో ప్రవేశానికి విద్యార్థి ఎంపిక



అఖిలేష్‌ను అభినందిస్తున్న ఎంఈఓ స్వరూప్, ఉపాధ్యాయులు

పెరవలి: ఇటీవల నిర్వహించిన గురుకులంలో ప్రవేశ పరీక్షలో తీపర్రు విద్యార్థి అఖిలేష్ ఉత్తమ ప్రతిభ చూపి సీటు సాధించినట్టు ఎంఈఓ బి.బాలసుబ్రహ్మణ్య స్వరూప్ తెలిపారు. తీపర్రు ప్రాథమిక పాఠశాల నాలుగో తరగతి విద్యార్థి అఖిలేష్‌ను బుధవారం ఉపాధ్యాయులు పీకేఏ లక్ష్మీకుమారి, దుర్గాను, విద్యార్థి తల్లిదండ్రులు చంద్రశేఖర్ గాయత్రిలను అభినందించారు.

నేత్రదానం

ధవళేశ్వరం: నిడదవోలులోని రామాయమ్మ ఇంటర్నేషనల్ ఐ బ్యాంక్‌కు స్థానిక జంగాలవీధికి చెందిన గవర జోగినాయుడు(85) నేత్రాలను ఆయన కుమారుడు నేత్రదానం చేశారు. జోగి నాయుడు బుధవారం ఉదయం ప్రమాదవశాత్తు ఇంట్లో జారిపడి మృతి చెందారు. మరొకరి జీవితంలో వెలుగులు నింపాలన్న ఉద్దేశంతో ఆయన కుమారుడు గవర వరప్రసాద్, రమేష్ నిడదవోలులోని ఐ బ్యాంక్‌కు నేత్రదానం కోసం సమాచారం అందజేశారు. ఐ బ్యాంక్ సిబ్బంది వచ్చి జోగినాయుడు కార్నియాలను సేకరించారు. తండ్రి నేత్రాలను దానం చేసిన కుమారులను పెన్షనర్ల సంఘ నాయకుడు యర్రమోతు ధర్మరాజు అభినందించారు.